నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్ 1
ఆదివారం | మే 19, 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో దగా : ఎంపీపీ

నవతెలంగాణ-ఖానాపురం

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల పండించిన ధాన్యాన్ని తరుగు, తేమ పేరుతో దగా చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మండలంలోని మనుబోతుల గడ్డ, బండమీది మామిడి తండా గ్రామాల్లో ప్రభుత్వ ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక పార్టీ నాయకులతో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధన ప్రకారంగా 40 కిలోల బస్తా ధాన్యానికి తరుగు కేవలం 700 గ్రాములు మాత్రమే తరుగు తీయవలసి ఉండగా... ప్రస్తుత కొనుగోలు కేంద్రాలలో ఒక బస్తాకి 42 కిలోల ధాన్యాన్ని కాంటావేసి 2కిలోల ధాన్యం తరుగు పేరుతో రైతులను దోపిడీ



చేస్తున్నారని మండిపడ్డారు. మిల్లర్లు రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ధాన్యంలో తేమ, తాలు పేరుతో తరుగుతీస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు సైతం మిల్లర్ల తో కుమ్మక్కై, రైతులకు అన్యాయం చేస్తున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం అందుబాటులో ఉన్న సీఈఓ ఆంజనేయులు తో మాట్లాడి రైతుల పండించిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, మాజీ సర్పంచ్ వల్లపు సోమయ్య, తేజావత్ బాలునాయక్, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఇన్నర్‌రింగ్ రోడ్, నేషనల్ హైవే, రైల్వే, ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టుల వారిగా భూ సేకరణ పూర్తి చేసి అవార్డు పాస్ చేసిన, రైతులకు చెల్లించిన, చెల్లించాల్సిన పరిహారం వివరాలను అధి కారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణావేణి, కుడా పిఓ అజిత్ రెడ్డి, టిజిఐఐసి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం

రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతు సహకార సంఘం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ కన్వీనర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం బుధరావుపేట గ్రామ పరిధిలో శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు లాల్‌సాబ్, సమన్వయ కమిటీ అధ్యక్షులు పల్స రమేష్, పొదుపు గంటి మధు, మోడం ఎల్ల గౌడ్, ప్రశాంత్, ఖాదర్ పాషా, మహమ్మద్ నజీర్, మోకాళ్ళ మురళి, బండి శీను తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

2018 డిసెంబర్ 1వ తేదీ నుండి అప్పులు తీసుకున్న రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపచేయాలని ధరణి రైతు సంక్షేమ సంఘం పర్వతగిరి మండల రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శనివారం వారు మీడియా తో మాట్లాడుతూ ఇటీవల పలు పత్రికల్లో 2019 ఏప్రిల్ 1వ తేదీ నుండి, 2023 డిసెంబర్ 10వ తేదీ లోపు అప్పులు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని వచ్చిన దానిపై, కొంత వెసులుబాటు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేవలం ముగింపు తేదీ మాత్రమే ప్రకటించి, అంతకుముందు ఉన్న రైతుల పాత బకాయిలు మొత్తము రుణమాఫీ చేశారని, అలాగే అప్పులు చెల్లించిన రైతులకు కూడా ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున బోనస్ కూడా ఇచ్చారని, సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోరికను మన్నించి నాలుగు నెలల సమయం వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులకు ఎంత అప్పు తీసుకున్నా కానీ, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ధరణి రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొల్లూరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి బక్కి రాజు, ఉపాధ్యక్షుడు బక్కి శ్రీనివాస్ సభ్యులు వర్ధినేని కేశవరావు, కొల్లూరి వెంకటస్వామి, కొల్లూరి మల్లయ్య, ఎండి.యాకూబ్, బక్కి యాకయ్య, చిరుకొండ అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్ల కాలువలో మొసలి సంచారం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాత మగ్దుంపురం గ్రామ శివారులో గల చెరువు పారుకం నుండి వ్యవసాయ భూములకు సాగునీరు అందించే పిల్ల కాలువలో మొసలి శుక్రవారం సాయంత్రం ప్రత్యక్షమైంది, ఆ మొసలి ని స్థానిక రైతులు చూసి ఒక్కసారిగా భయాందోళన చెందారు. ఈ కాల్వకు సమీపంలో గ్రామానికి చెందిన మైనారిటీ లు నివసించే ఇండ్లు ఉండడంతో స్థానికులు, రైతులు ఏ క్షణం ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే ఆ మొసలని సంబంధిత అటవీశాఖ అధికారులు మరోచోటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని నీరు కుళ్ళు గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు వినోద్ ఆచార్య మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాన సాత్వికవేత్త భవిష్యత్ తరాలకు కాలజ్ఞానాన్ని బోధించి జరగబోయే విషయాలను అన్నింటిని ముందుగానే తెలియజేసిన మహా జ్ఞాని వీరేంద్ర వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడారు. పొనుగోటి ప్రభాకర చారి దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సలేంద్ర వినోద్ ఆచార్య ఉప్పునూతల అన్నమాచారి కోశాధికారి శ్రీనివాస్‌చారి, రాజేశ్వర చారి, గురుసాయి, శ్రీధరా చార్యులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య కేసులో ఇద్దరి రిమాండ్

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని పీచర పరిధి వావిళ్లకుంట తండాకు చెందిన బానోత్ నారాయణ, బానోత్ అనిల్‌లను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు వేలేరు ఎస్సై డి.హరిత తెలిపారు. శనివారం ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ బానోతు నారాయణ కూతురు శిరీష ప్రేమించి పెళ్లి చేసుకుంటుందని తెలిసి హాస్టల్ నుంచి ఇంటికి తీసుకువచ్చి ఒక గదిలో పెట్టి తాళం వేసి వేధించగా ఆమె పురుగుల మందుసేవించి ఆత్మహత్య చేసుకుంది. శిరీష మృతికి కారణమైన తండ్రి అయిన నారాయణ, సోదరుడు అనిల్‌లను శనివారం రిమాండుకు పంపినట్లు తెలిపారు.

అన్నదానం గొప్పదానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని బిల్డర్ నేదునూరి కోటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలోని కళ్యాణ మండపంలో శనివారం ఆంజనేయ స్వాములకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాత కోటేశ్వర్‌రావు చేతుల మీదుగా మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 400మంది స్వాములకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి దేవస్థానం అంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

ఇద్దరు జీడబ్ల్యుఎంసీ జవాన్లపై కేసు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధి 23వ డివిజన్ కొత్తవాడలో జవాన్లు హుస్సేన్, శ్రవణ్ ప్రభుత్వ ఫైపులను దొంగిలించి పోతన నగర్ లో అమ్మకం చేస్తున్న క్రమంలో ఇటీవల శానిటరీ ఇన్స్పెక్టర్ నేరుగా పట్టుకోవడంతో వారి ఇరువురిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లస్వామి ఫిర్యాదుల మేరకు శనివారం కేసు నమో దు చేసి విచారణ జరుపుతున్నామని స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం ద్వారా నిర్వహించే పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి గ్రూప్-1 ప్రిలిమ్స్, ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అధికా రుల తోసమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు టిపిఎస్‌సీ ద్వారా నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావర ణంలో సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. 17 కేంద్రాల్లో 9168 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్‌మెం టల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలెటర్లను నియమించాలని సూచించారు. ప్రతి కేంద్రం సీసీ కెమెరా నిఘాలో ఉంటుందన్నారు. ఈ సారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రతి కేంద్రంలో ఇద్దరు ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు.

అదేవిధంగా ఈనెల 24 నుండి జరిగే ఇంటర్మీడి యట్, అడ్వాన్స్ సప్లమెంటరీ, జూన్ 3 నుండి జరిగే ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు కూడా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటర్మీడి యట్ పరీక్షలు 17 కేంద్రాల్లో, ఎస్-ఎస్‌సి పరీక్షలు రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నా రు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిం చాలని, నిరంతర విద్యుత్ ఉండాలని, వికలాం గుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుంచి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిపి రవీందర్, ఆర్డీఓ సిదం దత్తు, జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి మాధవ రావు, ఎన్ పిడిసిఎల్ ఎస్ఇ మధుసూదన్, గ్రూప్-1 పరీక్షల జిల్లా సమన్వ యకర్త చంద్రమౌళి, విద్యుత్, వైద్య ఆరోగ్య, తపా ల, పోలీస్,టి ఎస్ ఆర్టీసీ సంబంధిత శాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

చివరి శ్వాస వరకు కమ్యూనిస్ట్‌గా పోరాడిన రామసురేందర్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

కామ్రేడ్ రామ సురేందర్ తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టుగా పోరాడి అమరజీవిగా నిలిచారని సీపీఐ (ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య అన్నారు. శనివారం ఖిలావరంగల్ మండలంలోని శివనగర్ ఏసిరెడ్డి నగర్‌లో ఆవుల ఉదయ్ అధ్యక్షతన కామ్రేడ్ రామసురేందర్ 24వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య సురేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతంలో కామ్రేడ్ సురేందర్ వేలాది మందికి గుడిసెలు వేయించి వారికి నివాసంకల్పించడం జరిగిందన్నారు. యువజన సంఘాలను ఏర్పాటు చేసి యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా సన్మార్గంలో నడిచేట్లు కృషిచేశాడన్నారు.. సురేందర్ ప్రజా ప్రతినిధిగా ఉంటూ వచ్చిన నిధులను పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించి పేద ప్రజలకు అన్ని విధాల సేవలు అందించారన్నారు. పేద బడుగు బలహీనవర్గాల పిల్లల చదువు కోసం అనేక పాఠశాలను స్థాపించాడని గుర్తు చేశారు.

పేదల సమస్యలపై నిరంతరం కొట్లాడే సురేందర్‌ను కొన్ని దుష్టశక్తులు ఓర్వలేక ఆయనను హతమార్చడం జరిగిందన్నారు. సిపిఎం పార్టీ నాయకులు రామసురేందర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నళిగంటి రత్నమాల, జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు భవాని సిపిఎం ఖిలా వరంగల్ ఏరియా కమిటీ సభ్యులు లక్ష్మీరాధ, సదానందం, అనసూయ, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లాఅధ్యక్షుడు చుక్కప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇఎపిసెట్ 2024 ఫలితాల్లో షైన్ విజయకేతనం



T. HOMA PRIYA
HT.No. 2413S01005
Rank: 466 (Medical)



MD. SOHAI
HT.No. 2412L07154
Rank: 732 (Medical)



V. SARAYU REDDY
HT.No. 2421R03172
Rank: 1370 (Engineering)



SIMI RIZA
HT.No. 2424R01174
Rank: 1385 (Engineering)

నవతెలంగాణ-నయీంనగర్

ఇఎపి సెట్-2024ఎంట్రన్స్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 466, 1370 ర్యాంకులను సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్‌యాదవ్, డైరెక్టర్ పి. రాజేంద్రకుమార్, మూగుల రమ, మూగుల రమేష్ లుసంయుక్తంగా తెలియజేశారు. శనివారం విడుదల చేసిన ఇఎపిసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో షైన్ జూనియర్ కాలేజీ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ, మెయిన్స్, నీట్, ఎంసెట్లో అత్యుత్తమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కేటగిరీలో 466 ర్యాంకు సాధించిన టి.హేమ ప్రియ, 732 ర్యాంకు సాధించిన ఎండి.సోహెల్, 7645 ర్యాంకు సాధించిన వైష్ణవి, 8525 ర్యాంకు సాధించిన ఆర్.ధనస్మిత, ఇంజనీరింగ్ కేటగిరిలో 1370 ర్యాంకు సాధించిన వి.సరయు రెడ్డి, 1385ర్యాంకు సాధించిన సీమిరిజ, 3154 ర్యాంకు సాధించిన బి.వరుణ్, 6371 ర్యాంకు సాధించిన సిఎస్.చరణ్ సాయితేజ, 6729 ర్యాంకు సాధించిన ఎస్.సుధాంస్ రెడ్డి, 8017 ర్యాంకు సాధించిన ఎం.అక్షయ, 9103 ర్యాంకు సాధించిన పి.జయంత్ లకు చైర్మన్ మూగ కుమారు అభినందనలు తెలియజేశాడు.

ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కళాశాల ప్రిన్సిపల్ మూగబోయిన రాజుగౌడ్, కొత్తకొండ శ్రీనివాస్‌గౌడ్, ప్రవళిక అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలి : ఎర్రబెల్లి స్వర్ణ



నవతెలంగాణ-పర్వతగిరి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కషి చేయాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్ లో శనివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వర్ధన్నపేట మండల పరిధిలో 1777 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని ప్రతి ఓటరును కలిసి మేధావి వర్గం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని కోరాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే నిరుద్యోగ యువతకు,ఉద్యోగులకు అన్ని విధాలుగా న్యాయం చేకూరుతుందన్నారు.ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మల్లన్న ఉంటాడు కాబట్టి అందరికి న్యాయం జరగాలంటే ఈ ఎన్నికల్లో మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ గుండెబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య, నాయకులు మహ్మద్ ఆఫ్సర్, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్,మంచాల రామకృష్ణ, గుజ్జ రవీందర్ రెడ్డి,చిదురాల కుమారస్వామి,షబ్బీర్, అన్వర్,మోటపోతుల శ్రీనివాస్, బంగారు సదానందం, బచ్చు గంగాధర్ రావు, చందు మల్లయ్య, పాక సుజాత, లింగం రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ చెల్లింపులు ప్రారంభించాలి : అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

సీఎంఆర్ చెల్లింపులు ప్రారంభించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయలో వానాకాలము 2023-24 కి సంబంధించిన సిఎంఆర్ చెల్లింపులపై రాబాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం 2023-24 సిఎంఆర్ చెల్లింపుల పురోగతి చాల తక్కువగా ఉన్నదని ప్రతీ రైస్‌మిల్లర్ వారి రైస్ మిల్ సామర్థ్యానికి అను గుణంగా త్వరితగతిన సిఎంఆర్ చెల్లించాలని, ఇంకను సిఎంఆర్ చెల్లింపులు ప్రారంభించని రైస్‌మిల్లర్లు త్వరతగతిన సిఎంఆర్ చెల్లింపులు ప్రారంభించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 2023-24 ఖరీఫ్ లక్ష్యం 38255 మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటికి 17140 మెట్రి క్ టన్నులు డెలివరీ అయ్యిందని, మిగతావి త్వరి తగతిన చేయాలన్నారు. పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజు వారీ లక్ష్యం ప్రకారం వారి పరిధిలోని మిల్లుల నుండి సిఎంఆర్



డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, ఎఫ్‌సీఐ అధికారులు సిఎంఆర్ గోడౌన్‌లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని, ఎస్‌డబ్ల్యూసి వారు గోడౌన్‌లో స్టాక్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమాలీలను సమ కూర్చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరా అధికారి రెడ్డి, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ సంధ్యారాణి పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- 'నవతెలంగాణ' కథనానికి స్పందించిన కమిషనర్

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల నిర్లక్ష్యపు ధోరణిలో జవాన్ల విధులు అనే కథనం నవతెలంగాణ పత్రికలో వెలువడిన విష యం విదితమే ఈ కథనానికి బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే స్పందించి శనివారం శాని టరీ ఇన్స్పెక్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించి నిర్లక్ష్యంగా, విధులకు హాజరుకాకుండా ఉన్న పారి శుద్ధ కార్మికులు, జవాన్లు ఉంటే తమ దష్టికి తీసు కు వస్తే కచ్చితంగా చర్యలు ఉంటాయని సానిటరీ ఇన్స్పె క్టర్లకు బల్దియా కమిషనర్ ఆదేశించారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఊరుగొండ బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ పరామర్శించి 50 కేజీల బియ్యం తో ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టాపురం వెంకట్ రాజ్, దాడి సదానందం, వల్లందాసు చిన్న రంగయ్య, జుట్టుకొండ కోటి, కన్నె సాంబయ్య పొడిసెట్టి దేవేందర్, మద్దెబోయిన రాజయ్య, గుర్రాల సదానందం, చందసాని అశోక్, మచ్చర్ల సందీప్, కందికొండ దేవేందర్, జుట్టుకొండ నాగయ్య చిన్న, కొంగ యాకయ్య, మహమ్మద్ యాకూబ్ పాషా, మార్త కష్ణ, దాడి వినయ్, బైరి మహేష్ పాల్గొన్నారు.

డే అవుట్ బస్సును నడిపించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

తొర్రూర్ నుండి వయా పర్వతగిరి గవిచర్ల మీదుగా వరంగల్ కు డేఅవుట్ ఒక బస్సును తొర్రూర్ డిపో నుండి నడిపించాలని డిఎంను మండలంలోని టి.సోమారం గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతీరోజు ఉదయం 8 తరువాత సాయంత్రం ఆరు తర్వాత వయా గవిచర్ల, సోమారం పర్వతగిరి మీదుగా ఒక్క బస్సు కూడా లేదని కాంగ్రెస్ నాయకులు జిల్లా కనకయ్య, ఎల్లగౌడ్, శేఖర్, నాగరాజు, మహమూద్ తదితరులు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యవసర పరిస్థితుల్లో వరంగల్‌కు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఈ రూట్లో తొర్రూరు డిపో నుండి బస్సు నడిపించాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-పర్వతగిరి



ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే రాయపర్తి మండలం సన్నూర్ గ్రామానికి చెందిన గుబా ఎల్లయ్య రెండవ కుమార్తె వసంత (24)ను నెల్లికుదురు మండలం చెట్లముప్పారం గ్రామానికి చెందిన మల్లం రాజు కుమారుడు మల్లం శ్రీకాంత్ (26)తో ఏప్రిల్ 4 వివాహం జరిగింది. వివాహ అనంతరం అన్నారం షరీఫ్ గ్రామంలోని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం భర్త శ్రీకాంత్ తన విధులు నిమిత్తం వరంగల్ వెళ్ళాడు. అత్త కోమల తన కూతురు వద్దకు ఐదురోజుల క్రితం హైదరాబాద్ వెళ్ళింది. శ్రీకాంత్ వేరొక అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో మానసికంగా విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్స్ కి ఉరి వేసుకొని మతి చెందిందని తండ్రి ఎల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎంజిఎంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.వెంకన్న తెలిపారు.

జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల రైతులు జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకొని భూసారాన్ని పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనురాధ సూచించారు. ఈ సందర్భంగా ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు వరి పొలంలో ఇతర దుక్కులలో పాటు కోసం జీలుగ, పచ్చిరొట్టె విత్తనాలను వేసుకుంటే రైతులకు మేలు జరుగుతుందన్నారు. అవసరమైన రైతులు హసన్‌పర్తి ఆగ్రోస్ కేంద్రంలో అందుబాటులో ఉన్న జీలుగ విత్తనాలను 30కిలోల బస్తాకు హ మాలీ తో కలిపి రూ.1125 చెల్లించి పొందవచ్చన్నారు. ఇందుకు రైతులు సంబంధిత పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలతో వెంట తీసుకొని వచ్చి కేంద్రంలో అందజేయాలని సూచించారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో భాగంగా నేడు వర్ధన్నపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వర్ధన్నపేట లో ఏర్పాటు చేయనున్నట్లు బీఆర్ఎస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్నారని మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రాంశెట్టి మౌనిక తెలిపారు. ఎల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధి ఎల్లాపూర్, అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయం, బావుపేట క్రాసు రోడ్డులోని మాంటిస్సోరి పాఠశాల పరిధిలోని పలు ప్రాంతాలలో ఈ విద్యుత్ కోత విధిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు.

పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయండి : జీడబ్ల్యుఎంసీ కమీషనర్



నవతెలంగాణ-వరంగల్
నాలాల్లో పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. జీ డబ్ల్యు ఎంసి పరిధిలోని హన్మకొండ ప్రాంతంలో కొనసాగుతున్న డీసిల్టింగ్ పనుల పురోగతిని శనివారం కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాకతీయ డిగ్రీ కళాశాల సమీపంలో, హంటర్ రోడ్ జూ పార్క్ ఎదురుగా, నందిహిల్స్ ఏరియా జూలై వాడ ఎస్ టి హాస్టల్ దర్గా ఖాజీపేట రైల్వే ట్రాక్ వెంబడి ,అంబేద్కర్ భవన్ సమీపం లో ప్రెసిడెన్సీ స్కూల్ వద్ద గల నాలా, గుండ్ల సింగారం ప్రాంతాల్లో ని నాలాల్లో డీసిల్టింగ్‌తోపాటు పారిశుద్య నిర్వ హణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా వారంరోజుల్లో డ్రైన్లు నాలాల్లో డీసిల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, వర్షాలు కురిసే క్రమంలో వరద నీటికి ఆటంకాలు లేకుండా సక్రమం గా ప్రవాహం కొనసా గేలా చూడాలని, ప్రస్తుతం కొనసాగుతున్న డీ సిల్టింగ్ పనులు పక్కగా జరిగితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, ఏఈలు హరికుమార్, మేనక విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనిల్, కరుణాకర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ విచారణను ఆహ్వానిస్తున్నా

- కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
నేను కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ గా నా మూడు సంవత్సరాల పదవీ కాలంలో ఎక్కడా కూడా నిబంధనలను ఉల్లంఘించలేదని ప్రభుత్వ ఆదేశాల మేరకు విజిలెన్స్ విచారణను ఆహ్వానిస్తున్నానని కేయూ వీసీ రమేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నేను ఇక్కడే ఓ నిరుపేద కుటుంబంలో పుట్టి, ఇక్కడే ఉన్నత విద్యను అభ్యసించి ఇక్కడే ఉద్యోగంపొంది 30 ఏళ్లకు పైగా పని చేశానని కిందిస్థాయి నుండి అత్యున్నతమైన వైస్‌ఛాన్సలర్‌గా మూడేళ్ల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని యూనివర్సిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఆ ఫలితమే న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్. దీంతో జాతీయ స్థాయిలో యూనివర్సిటీ హోదా, ప్రతిష్టను మరింతగా పెంచామని ప్రతిష్మాత్మక ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌ను నిర్వహినట్లు వివరించారు. గత మూడేళ్లలో యూనివర్సిటి సిబ్బందికి, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన అన్ని రకాల సదుపాయాలు, బెనిఫిట్స్, బకాయిలు అందించాను. యూనివర్సిటీ చరిత్రలోనే మొదటిసారిగా ప్రభుత్వ సహకారంతో 507మంది దినసరి, తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు 3నుండి 4రెట్లు పెంచాం. ఒకవైపు అధ్యాపకుల కొరత ఉన్నప్పటికీ 300 మందికి పైగా పిహెచ్‌డీ అడ్మిషన్లు అన్నిరకాల రూల్స్ అండ్ రెగ్యులేషన్ అనుసరిస్తూ ప్రవేశాలు కల్పించాం. దీనిపై సైతం గతంలో కొందరు వ్యక్తులు తీవ్ర ఆరోపణలు చేయడంతో తెలంగాణా ప్రభుత్వం ఒక ఎంక్వైరీ కమిటీని నియమించింది. ఆ కమిటీ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని, ఆరోపణలు అన్నీ అవాస్తవాలు అని తేల్చింది. నా పదవికాలంలో ఒక్క పర్మనెంట్ రిక్రూట్మెంట్ కూడా జరగలేదు.యూనివర్సిటీ భూమి ఒక్క గుంట కూడ అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగాను. దొడ్డిదారిలో ప్రమోషన్ల పొందాలని చూసే వ్యక్తులు, యూనివర్సిటీ అభివద్ధిని ఓర్వలేక దిగజార్చే ప్రయత్నం చేస్తున్న వ్యక్తులు, అక్రమ అడ్మిషన్లు కావాలని గగ్గోలు పెట్టే వ్యక్తులు చేసిన ఫిర్యాదు మీద ప్రభుత్వం విజిలెన్స్ కమిటీ వేయడాన్ని నేను పూర్తిగా స్వాగతిస్తున్నాను.

ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పుల పంపిణీ



నవతెలంగాణ-శాయంపేట
ఈనెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ నమోదు చేసుకున్న పట్టభద్రులకు శాయంపేటలో బిఎల్ఓ రత్నమాల శనివారం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో శాయంపేట మండలం నుండి 1897 మంది ఓటర్లు ఉండగా, పురు షులు 1260, మహిళలు 637మంది ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. బీఎల్ఓలు పట్టభద్రులకు ఓటర్ స్లీప్‌లను పంపిణీ చేస్తున్నారు.
ఆత్మకూరు : ఈ నెల 27 న వరంగల్ , ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తహశీల్దార్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని 16 గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటర్లు 1898 ఉన్నారు. వారందరికీ శనివారం బీఎల్ఓలో ద్వారా ఇంటింటికి ఓటర్ స్లీప్‌లు పంపిణీ చేపట్టినట్లు తహశీల్దార్ తెలిపారు.

మండలంలో పట్టభద్రుల ఓటర్లు 1898

నవతెలంగాణ-ఆత్మకూరు
ఆత్మకూరు మండలంలోని 16 గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటర్లు మొత్తం 1898 ఉన్నట్లుగా తాసీల్దార్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో 89 పోలింగ్ కేంద్రంలో 910 ఓటర్లు ఉండగా 90 పోలింగ్ కేంద్రం లో 988 ఓటర్లు ఉన్నారని. మొత్తం 1898 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1258 , మహిళలు 640 ఉన్నట్లు ఎమ్మార్వో తెలిపారు.

కన్నూర్ జీపీని సందర్శించిన డీపీఓ



నవతెలంగాణ-కమలాపూర్
మండలంలోని కన్నూరు గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సాలిడ్ వెస్ట్, గ్రామశానిటేషన్, నర్సరీ పని తీరుపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. శానిటేషన్ నిరంతరంగా ఉండాలని వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వచభారత్ ప్రతినిధులు సంపత్ కుమార్, ప్రవీణ్, సౌమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-కమలాపూర్
వరి ధాన్యం కొనుగోలు అంశంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని కొనుగోలు కేంద్రాలు తెరిచి నెల రోజులు గడిచిన ఇప్పటివరకు కమలాపూర్ మండల కేంద్రంలో 30శాతం మాత్రమే కొనుగోలు జరిగిందని బీజెపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న (కల్లాల్లో) కొనుగోలు కేంద్రాలలో మొలకలు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తేమ,తూకం, గన్ని సంచులతో కాలయాపన చేస్తుందని దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, మాజీ సర్పంచ్ పబ్బు రమేష్, మేడిపల్లి రాజు, నరిగే ఓదెలు, తిరుపతి, రమేష్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



నవతెలంగాణ-శాయంపేట
మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహెూత్సవాన్ని విశ్వబ్రాహ్మణు లు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పురోహితులు శ్రావణ్ వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, నవగ్రహ పూజ, హెూమాన్ని నిర్వహిం చారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంక రించిన వాహనంపై వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటాన్ని ప్రతిష్టించి గ్రామం లోని పురవీధుల గుండా ఊరేగించగా, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమసంఘం మం డల అధ్యక్షులు సలేంద్ర రవీంద్రచారి, నాయకులు ఉప్పునూ తల ప్రసాద్, బొల్లోజు ఓంకార్, ఉప్పునూతల అశోక్, గుటోజు రవీంద్రచారి, రామ్ గోపా ల్, కృష్ణమూర్తి, వీరేశం, సత్యం, వీరనరసయ్య, భద్రయ్య, రమేష్, పరిపూర్ణా చారి, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
కాజీపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాజీపేటను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటన్నింటినీ విస్మరించి వివక్షత చూపుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య కేంద్రంలోని విమర్శించారు. కాజీపేట పట్టణ సంక్షేమ పోరాట వేదిక అధ్యక్షులు ఎం.చుక్కయ్య అధ్యక్షతన కాజీపేట పట్టణ ప్రజా సంక్షేమ పోరాట వేదిక ఆధ్వర్యంలో ఫాతిమా నగర్ సిద్ధార్థ పార్క్‌లో శనివారం మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ కాజీపేటను రైల్వే డివిజన్‌గా అభివృద్ధి చేయవచ్చని, రైల్వే ఆధారిత పరిశ్రమలను నెలకొల్పవచ్చని, కాజీపేట్ నిట్ ఆధారంగా దేశంలో ఇంజనీరింగ్ రంగంలో ప్రత్యేక ఐఐటి సాంకేతిక పరిశోధకుల కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చని, రాంపూర్ మడికొండ ఇండస్ట్రీస్ ఏరియాను ఐటీహబ్‌గా, పారిశ్రామిక కారిడార్ గా తీర్చిదిద్దవచ్చన్నారు. నేటి యువతరానికి ఎంతో ఉపాధి అవకాశాలు కల్పించే టువంటి వనరులు ఉన్నా కూడా వాటిని విస్మరిస్తున్నారన్నారు.
నాటి ఎంపీ పెండ్యాల రాఘవరావు మినహా, మరే ఇతర ఎంపీ కూడా నేటి వరకు ఈ ప్రాంత అభివృద్ధి దిశగా కృషి చేయలేదని, ప్రజాప్రతినిధులకు తమ ప్రాంతా అభివద్ధిపై దీర్ఘకాలిక దష్టి ఉండాలి అన్నారు. 2024లో గెలవబోయే వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు ఆ దిశగా కృషి చేసి కాజీపేట ప్రాంతాన్ని ఓపారిశ్రామిక కేంద్రంగా, విద్యా కేంద్రంగా, ఐటి హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర నుండి నిధులు రాబట్టాలని కోరారు. అందు కోసం కాజీపేట ప్రాంత ప్రజలు ఏ సమ యంలోనైనా ఎంతో చైతన్యంతో సహకరిస్తారన్నారు.
అనంతరం సమావేశ అధ్యక్షులు ఎం చుక్కయ్య మాట్లాడుతూ కాజీపేట పట్టణంలో ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం సంక్షేమ పోరాట వేదిక ఏర్పడిందన్నారు. ఈ వేదిక ప్రజలను చైతన్య పరుస్తుందని, అదేవిధంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక మున్సిపల్ సమస్యలపై ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలను పోరాట దిశగా కూడా కదిలిస్తుందని, రాబోయే రోజుల్లో కాజీపేట పట్టణ పరిసర ప్రాంతాల బహుముఖ అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ వేదిక కృషి చేస్తుందని అదేవిధంగా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు చుక్కయ్య తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, జె .మురళి, విజయ్, బి భాగ్యలక్ష్మి, విమల, రేణుక, గౌని సాంబయ్య, సంటి రవి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సైనికుడిలా పనిచేసి ఎమ్మెల్సీ పదవికే వన్నెతెస్తా

- మీట్ ది ప్రెస్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
నా ఎమ్మెల్సీ విత్తనాన్ని మొత్తం విద్యార్థి నిరుద్యోగ సంక్షేమ నిధిగా ఏర్పాటు చేసి ఎమ్మెల్సీగా కొనసాగినన్ని రోజులు వేతనం తీసుకోకుండా ఒక సైనికుడు లాగా పని చేసి ప్రతిపక్ష నాయకుడిగా ఎమ్మెల్సీ పదవికే వన్నె తీసుకువస్తానని శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీ ట్ ది ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతోకొడతా అని రైతుల ఆత్మగౌరవం మీదదెబ్బ కొట్టారు. అలాంటి వ్యక్తికి రైతు బిడ్డలు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. 46 జీఓను ప్రభుత్వం మెడలు వంచి రద్దు చేయిస్తానని అవసరమైతే సభను స్తంభింపజేస్తానన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్ కాలర్ ఎగరవేసుకునేలా నా నడవడిక ఉంటుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానమైన వరంగల్-ఖమ్మం - నల్గొండ ప్రాంతంలో 32 మందికి అధికార పార్టీ నాయకులు ఉంటే కేవలం 2 ఎమ్మెల్యేలు మాత్రమే ప్రతిపక్ష నాయకులు మాత్రమే ఉన్నారన్నారు.ప్రతిపక్షం కూడా బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందని ఖమ్మం వరంగల్ నల్గొండ చైతన్యవంతమైన ప్రజలు కాబట్టి పట్టభద్రులంతా ప్రభుత్వాన్ని ప్ర శ్నించే నాకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నేను సమస్యల ను ప్రశ్నించడంతో పాటు పరిష్కారం కోసం కూడా కృషిచేసాను. నిరుద్యోగ సమస్యలపై మాట్లాడినా పరిష్కారం కోసం జాబ్ మేలా నిర్వహించాను.విద్యార్థి, నిరుద్యోగులు, కోచింగ్ సెంటర్లో ఫీజు కట్టలేకపోతున్నారని రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ అప్ ను ఉచితంగా రూపొందించి అందించడం జరిగింది.తెలంగాణలో ప్రతీ సమస్య పై సంపూర్ణమైన అవగాన ఉన్నాయన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, లెనిన్, గాడిపల్లి మధు, మస్కపూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టాల కడలిలో జీడబ్ల్యుఎంసీ డీఆర్ఎఫ్ కార్మికులు

- యంత్రాల కొరతతో సిబ్బంది ఇబ్బంది
- ఐదేళ్లయినా జరగని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్
- ప్రకృతి వైపరిత్యాలు జరిగితే ఇబ్బందులే...



నవతెలంగాణ-వరంగల్
ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) కార్మికులకు కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2019లో తెలంగాణ రాష్ట్రంలో అప్పటీ ప్రభుత్వం ము న్సిపల్ కార్పొరేషన్లకు డీఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన ప్పుడు వెంటనే అప్పటి కమిషనర్ పమేలా సత్పతి అప్పటికప్పుడు డైరెక్ట్ రిక్రూమెంట్ చేయకుండా విలీన గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఎలక్ట్రికల్, పిహెచ్ వర్కర్స్ తీసుకొని డీఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. అప్పటినుండి ఇప్పటి వరకు డైరెక్ట్ రిక్రూ మెంట్ లేకుండానే వారితో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం డీఆర్ఎఫ్‌లో 30 మంది కార్మికుల్లో నలుగురు డ్రైవర్లు, 27 మంది కార్మికులు ఉన్నారు. అదేవిధంగా ఇద్దరు అధికారులు కలిసి మొత్తం 32 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. రోజురోజుకు ప్రకృతి వైపరీత్యాలు అధికంగా సంభవించడం వల్ల వరదలు అగ్ని ప్రమాదాలతోపాటు పాత భవనాలు కూలిపోయినప్పుడు గాలి దుమారాలు వచ్చినప్పుడు చెట్లు, స్తంభాలు విరిగి పడినా, బస్సు, రైల్వే వివిధ వాహనాల ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన డీఆర్ఎఫ్ కార్మికుల సేవలు ఎంతో ప్రాముఖ్యంగా ఉన్నప్పటికీ కనీసం వారికి యూనిఫామ్, కొబ్బరినూనె, గ్లౌజులు, హెల్మెట్స్, షూస్, సిమ్మింగ్ షాట్స్, డెమోలేషన్ పరికరాలు, డం పింగ్ యార్డ్ పరికరాలు, వంటి ఇతరత్రా మౌలిక వసతులు కల్పించడం లేదని కార్మికుల్లో గుసగుస లు వినబడుతున్నాయి.
ఏదైనా ప్రకృతి వైపరీత్యం వల్ల అధికంగా వరదలు వచ్చినప్పుడు డీఆర్ఎఫ్ కార్మికులు ప్రజలను రక్షించే క్రమంలో ఏదైనా దుర్ఘటన జరిగితే కనీసం వారికి ప్రమాద బీమాకూడా కల్పించడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే గత సంవత్సరం జూలై మాసంలో భారీవర్షాలు వస్తే వరంగల్ నగరం జలదిగ్బంధమైనపుడు ఇక్కడ ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది సరిపోకపోవడంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్ కార్పొరేషన్ నుండి డీఆర్ఎఫ్ బృందాలను తీసుకువచ్చి వారిచే విధులను నిర్వర్తించిన విషయం విదితమే. ఈ ఏడాది కూడా అధిక వర్షం పడితే నూతనంగా సిబ్బందిని తీసుకోకపోతే జీహెచ్ఎంసి, కరీంనగర్ కార్పొరేషన్లపై ఆధారపడవలసిన అవసరం ఉండదనే అనుమానాలు లేకపోలేదు.
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 12లక్షల జనాభా ఉన్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో సుమారు 5 అధికారులు, 100 మంది డీఆర్ఎఫ్ సిబ్బంది అవసరం ఎంతైనా ఉందని తెలుస్తోంది. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకుంటే ఉన్న సిబ్బందితో విధులు నిర్వర్తించడం కష్టతరమవుతుందని సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సరిపడు సిబ్బందిని నియమించి వారికి మౌలిక వసతులతో పాటు ఇన్సూరెన్స్ కల్పించాలనే చర్చ సాగుతుంది.

రహదారి నిర్మాణ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి

ఆర్టీసీ బస్సుల నిలిపివేతతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-నడికూడ
గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను అభివృద్ధి చేసి ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు మంజూరుచేసిన పనులను వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి వెంకటేశ్వర్ల పల్లె నుండి మర్రిపల్లి గూడెం వరకు, నార్లాపూర్ బ్రిడ్జి నుండి వెంకటేశ్వర్ల పల్లె బస్టాండ్ వరకు, వెంకటేశ్వర్ల పల్లె నుండి నరసింగాపూర్ వరకు ఉన్న రోడ్లను డబుల్ రోడ్లుగా మంజూరు చేసి ఈ రోడ్లకు టెండర్లు నిర్వహించారు. కానీ ఇప్పటివరకు కూడా ఈ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. రోడ్లు సరిగా లేకపోవడంతో హనుమకొండ నుండి బంగ్లా పల్లెకు వరంగల్ -1 డిపో నుండి ఆర్టీసి బస్సులు నిలిపివేశారు. బస్సులు నడవక ఐదు గ్రామాల ప్రజలు మర్రిపల్లి, వెంకటేశ్వర్ల పల్లె, నర్సింగాపూర్, వేములపల్లి, బంగళపల్లి, గుడిపహాడ్, మెట్టి పెల్లి గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ రోడ్ల పనులను తక్షణమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి వంగ లక్ష్మీ రవీందర్, ఎంపీటీసీ ఎరుకల లింగయ్య, మాజీ ఉపసర్పంచి కొడారిస్వప్న రవీందర్, పెండ్యాల మహేందర్ రెడ్డి, పాక రవీందర్, మందోటిరాజు, భాష మియా, పెగడ రమేష్, చెరుకుపల్లి వెంకటరెడ్డి, చెరుకుపల్లి రామి రెడ్డి, మహమ్మద్ రజాక్, మహమ్మద్ సోయల్, పోచంపల్లి దయానంద రెడ్డి తదితరులు ఉన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

- ఎంపీడీవో గుండె బాబు



నవతెలంగాణ-కమలాపూర్
అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు మే 20 లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో గుండె బాబు ఆదేశించారు. శనివారం పలు పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో 21 అమ్మ ఆదర్శ పాఠశాలలు ఎంపిక చేశామని తెలిపారు. పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ, పాఠశాల మరమ్మత్తులు, మౌలిక సదుపాయాలు వంటి పనులను పాఠశాలలు పునః ప్రారంభం కాకముంది పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కనీస వసతులు కల్పించాలని వినతి

తీగలబావి ప్రాంగణం వద్ద నిర్మితమై ఉన్న భక్తాంజనేయ ఆలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో బాబుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆధ్యాత్మిక భావనతో దీక్షలు చేపట్టి పూజలు నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి దీక్షపరులు స్వాములకు, భక్తులకు కనీస సౌకర్యాలు కలిపించుటకు గ్రామ ప్రత్యేక అధికారులు చొరవతీసుకోవాలని భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ, భక్తులు కోరుతున్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ఆత్మకూరు
ప్రజలు వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని అజార హాస్పిటల్ డాక్టర్ ఆయేషా అన్నారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో అజార హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గ్రామస్తులకు బిపి, షుగర్, గుండెకు సంబంధించిన వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధులు సోకగానే నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె గ్రామస్తులకు సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాల మీద వస్తుందని అప్రమత్తతే నివారణ అన్నారు. ఈ కార్యక్రమంలో అజార హాస్పిటల్ నిర్వాహకులు గిరి, వినీల్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి
తడిసిన దానిని కొనుగోలు చేయాలని రైతురక్షణ సమితి జిల్లా అధ్యక్షులు భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని బావుపేటలో వరిధాన్యం కొనుగోలు సెంటర్‌ను పరిశీలించారు. ఆరబోసిన మొలకెత్తుతున్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రక్షణ సమితి సభ్యులు, రైతులతో కలిసి పలు కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. హింగే భాస్కర్ మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని అధికారులు ఇటువంటి షరతులు లేకుండా, కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి సంబంధిత అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి, కార్యదర్శి కోదాటి మాధవరావు, రైతులు పాల్గొన్నారు.

మత్స్యగిరిస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాల విడుదల



నవతెలంగాణ-శాయంపేట
మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరి స్వామి అధ్యయన తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి 25 వరకు జరగనున్నాయి. ఈ మేరకు శనివారం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, ఆలయప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు జిన్నా ప్రతాప్ సేనారెడ్డి, కృష్ణమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి, ఇద్దరు కుమారులు అదృశ్యం

నవతెలంగాణ-ఎల్కతుర్తి
కుటుంబ కలహాలతో విసిగిపోయిన ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన సంఘటన మండలంలోని కోతులనడుమ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కోతుల నడుమ గ్రామానికి చెందిన తిరుపతి రమ్య (32) తన ఇంట్లో జరిగిన గొడవతో మనస్థాపం చెంది శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయినట్లు రమ్య తల్లి కరుణ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా విషయం తెలిసిన కాజీపేట ఏసీపీ తిరుమల్ పోలీసుస్టేషన్‌ను సందర్శించి కేసు వివరాలను తెలుసుకున్నారు. ఆచూకీ తెలిసినవారు 8712685013, 8712685130 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో జూన్ 8న నిర్వహించ నున్న జాతీయ లోక్‌అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి జి.ప్రేమలత అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు వరంగల్‌జిల్లా కోర్టులో, నర్సంపేట మండల కోర్టులో అదాలత్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు, రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో

నవతెలంగాణ-లింగాలగణపురం



ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను జనగామ ఆర్డీవో మురళి కృష్ణ శనివారం సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట తహసిల్దార్ వినయ లత, ఆర్ఐ కిషోర్, బిఎల్వోలు తదితరులు ఉన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ మాతా వారి జయంతి సందర్భంగా వాసవి క్లబ్, ఆర్య వైశ్య సంఘం లింగాల ఘనపురం మండలం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దారం అశోక్, సెక్రటరీ మెతుకు అనంత రాములు, సెక్రటరీ బెలిదే శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ గొడిశాల శివరామ కృష్ణ, చక్రపాణి, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఈ నెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 23,419 మంది ఉన్నారన్నారు. ఇందులో పురుష ఓటర్లు 14,915 మంది ఉండగా, మహిళా ఓటర్లు 8,503 మంది కాగా, ఇతరులు ఒకటిగా నమోదైనట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను జనగామ, ఘనపూర్ (స్టేషన్) డివిజన్ల పరిధిలో 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు, విద్యుత్, ఫర్నీచర్, తదితర మౌలిక వసతులను సరిచూసుకోవాలన్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్సులలో బ్యాలెట్ పేపర్‌తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, కలెక్టర్ కార్యాలయంలోనే ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, పోస్టల్ బ్యాలెట్లను స్వీకరిస్తామని తెలిపారు. అంతకుముందు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు దేవరాయి కొమరయ్య, డీఎస్. వెంకన్న, సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ బ్యాంకు నందు మైక్రో ఏటీఎం ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌లలో ఇది వరకు ఎన్నడూ లేని విధంగా మైక్రో ఏటీఎం ద్వారా వరంగల్ రీజియన్ బయ్యారం బ్రాంచ్ గౌరారం గ్రామంలో బ్యాంక్ మిత్ర గంగుల బయమ్మ వద్ద పాస్ బుక్ ప్రింటింగ్‌ను బయ్యారం బ్రాంచ్ మేనేజర్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎన్. మనోహర్ మాట్లాడుతూ మైక్రో ఏటీఎం ద్వారా పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు వచ్చే విధంగా టెక్నాలజీ అభివృద్ధి చేసిన సంస్థను ప్రత్యేకంగా అభినదించారు. అదే విధంగా గ్రామం నందు ప్రతీ ఖాతా దారుడు ఉచితంగా పాస్ బుక్ సేవలు పొందవచ్చు అన్నారు. ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం కూడ ఉండదని, గ్రామ ప్రజలకు పాస్ బుక్ ముద్రణ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. అదే విధంగా అన్నీ బ్యాంక్ మిత్ర పాయింట్లలో కూడ ప్రింటర్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్రాలు బయ్యు మహేష్, ఆమని, సంస్థ రీజినల్ ఇంచార్జ్ శోభన్, ఛానల్ మేనేజర్ రంజిత్, గ్రామ ప్రజలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



భూములు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-గార్ల

రైల్వే మూడవ లైన్ నిర్మాణంలో భాగంగా మండలంలోని మద్దివంచ, కొత్త తండ ప్రాంతాలలో భూములు కోల్పోతున్న పేదరైతుల భూములకు నష్ట పరిహారం చెల్లించాలని న్యూడెమోక్రసీ మండల నాయకులు గౌని భద్రయ్య డిమాండ్ చేశారు. మండలంలోని మద్దివంచ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 116లో సాగు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ న్యూ డెమోక్రసీ అధ్వర్యంలో శనివారం తహశీల్దారు రవీందర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాతల, ముత్తాతల కాలం నుండి సాగు చేసుకుంటూ అ భూములనే నమ్ముకొని వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్న భూములలో రైల్వే లైన్ నిర్మాణం చేసేందుకు భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తున్నారని, గత సంవత్సరం క్రితం రెవెన్యూ అధికారులు వచ్చి గ్రామ సభ పెట్టి సాగులో ఉన్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా భూములలో సర్వే మొదలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది రైతులకు నష్టపరిహారం చెల్లించి, మరి కొంతమందికి రైతులకు ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వలేదని వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌని మల్లేశం, భావ్ సింగ్, భాస్కర్, కృష్ణయ్య ,రంగారావు, భాధిత రైతులు మారుతి శ్రీరాములు, లక్కం వెంకన్న, ఇస్తా, లచ్చు, గౌడి మంగయ్య, జయమ్మ, వెంకటేశ్వర్లు, బిక్షం, రంగారావు, నాగేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నవతెలంగాణ-బయ్యారం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఎంపీటీసీ భూక్య లక్ష్మి అన్నారు. ప్రశ్నించే గొంతు నిత్యం ప్రజల సమస్యల పై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వాలు జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిమించటం చాలా సంతోషకరమైన విషయమని దీనిలో భాగంగానే ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ, ఖమ్మం, వరంగల్, వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులు గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సైనికులుగా పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కోరారు.

నెల్లికుదురు : కాంగ్రెస్ ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్, పట్టణాధ్యక్షుడు రత్నపురం యాకయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గుర్తుపై ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకొని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సట్ల యాకయ్య, సంతోష్, మోహన్, వారిపల్లి చందర్, వెన్నం భాస్కర్, సతీష్, నరేష్, నత్తిరి మల్లయ్య, మద్ది వెంకటేశ్వర్లు, పటేల్ నరేష్, పులి శ్రీను, హెచ్.రవి, హెచ్.మల్లేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిపించాలి

నెల్లికుదురు మండల వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్

వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న చేతి గుర్తుపై ఓట్లు వేసి ప్రతి ఒక్క పట్టభద్రుడు గెలిపించుకోవాలని మండల వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పటభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నకు సీఎం రేవంత్ రెడ్డి అవకాశం ఇచ్చాడని, ప్రతి ఒక్క పట్టభద్రుడు భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించి ప్రజా గొంతుకను శాసన మండలికి పంపించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.



గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వెల్లడి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని, పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అధికారులను ఆదేశించారు. శనివారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, డీసీపీ, ఏసీపీలతో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), డీఎస్ఓ పింకేశ్ కుమార్, ఏసీపీ, పీఎస్ఓ అంకిత్ కుమార్ శంక్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ నేపథ్యంలో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జూన్ 9న 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 3,697 మంది పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ (జనగామ) కొమురయ్య, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ నర్సయ్య, డీఈఓ రాము, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్లకు విశ్రాంతి..!

- పది రోజుల పాటు ప్రదర్శన నిలిపివేతకు ఎగ్జిబిటర్ల నిర్ణయం
- సిబ్బందికి జీతాలు, కరెంట్ బిల్లు వెళ్లలేని పరిస్థితులు
- వేసవిలో విడుదలకు నోచుకోని అగ్ర హీరోల సినిమాలు

నవతెలంగాణ-తొర్రూరు




సామాన్య, సగటు ప్రేక్షకులకు అతి తక్కువ ధరలో వినోదం అందిస్తున్న సినిమా థియేటర్లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. జిల్లాలోని పలు థియేటర్లో ప్రేక్షకులు రాక, ఆటలు ప్రదర్శించే పరిస్థితి లేక నష్టాలు చవిచూస్తున్నాయి. కాసులు రాబట్టుకునే సమయంలో ఈసారి కొత్త సమస్యలు ఎదుర్కొంటున్నాయి. విద్యా సంస్థలకు వేసవి సెలవులు ప్రకటించిన తర్వాత వరుసగా అగ్ర హీరోల సినిమాలు పోటాపోటీగా విడుదల కావాల్సి ఉండగా ఈ దఫా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు మూడు నెలల నుంచి ప్రముఖ నటుల సినిమాలు కానరాకుండా పోగా, కొందరు హీరోల సినిమాలో నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో నూతనంగా నిర్మిస్తున్న సినిమాల విడుదలకు ప్రతిబంధకాలు ఏర్పడగా థియేటర్లలో ప్రదర్శనలు జరగని పరిస్థితులు ఏర్పడ్డాయి. మహబూబాబాద్ జిల్లాలో సుమారుగా 15 థియేటర్లు మూతపడగా తొర్రూర్‌లో మూడు థియేటర్లు 15 రోజులపాటు మూసివేశారు.

తాజా పరిస్థితుల ప్రభావం...

కొత్త సినిమాల జాడ లేకపోవడంతో తాజాగా 15 రోజులపాటు సింగల్ స్క్రీన్ థియేటర్లను బంద్ చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రకటించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే తొర్రూరులో మూడు థియేటర్లకు శుక్రవారం నుంచి గేట్లకు తాళాలు పడినాయి. చిన్నాచితికా సినిమాలను ప్రదర్శించినా సరిగా కలెక్షన్లు రాక నష్టాల పాలయ్యే కన్నా పెద్ద హీరోల సినిమాలు విడుదల అయ్యాకనే థియేటర్లను తెరవాలని నిర్ణయించుకున్నారు.

చిన్న సినిమాలు నడవడం లేదు : సయ్యద్ పాషా, మేనేజర్, రామకృష్ణ ఏషియన్ థియేటర్



సాంకేతిక రంగం విస్తరించి ఇళ్లలో ఓటీటీలు, స్మార్ట్ ఫోన్లు అందుబాటులోకి రావడంతో సినిమా థియేటర్లకు ఆదరణ కరువవుతుంది. థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య రోజుకు తగ్గుతూ వస్తుంది. సినిమా థియేటర్లలో చిన్న సినిమాలకు ప్రేక్షకుల ఆదరణ ఉండడం లేదు. సరైన కలెక్షన్లు రావడం లేదు. సిబ్బందికి జీవితాలు, విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితులు ఉన్నాయి. కలెక్షన్లు లేక 15 రోజులపాటు ప్రదర్శనలు నిలిపివేశాం.



పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ధరణి, ప్రజావాణి, మీ-సేవ పెండింగ్ దరఖాస్తులపై శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా మీ-సేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిరోజూ ఈ పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై నివేదికను సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, ఈడీఎం దుర్గారావు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూరమ్మకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు జేవి చలపతిరావు మాతృమూర్తి జవ్వాడి సూరమ్మకు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ తరపున విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కమిటీ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు తెలిపారు.



అమ్మ ఆదర్శ పాఠశాలలో... మౌలిక వసతులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులపై పరిశీలించినట్లు ఎంపీడీవో బాలరాజు తెలిపారు. శనివారం మండలంలోని మదనతూర్తి మునిగలవీడు శ్రీరామగిరి దుర్గ భవాని తండా పార్వతమ్మ గూడెం బంజర గ్రామాలలో పాఠశాలను సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్, నీటి సౌకర్యం, మహిళ మరుగుదొడ్లు, స్లాబ్ మైనర్ రిపేర్‌లు తొందరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థులు కావలసిన వసతులను ఏర్పాటు చేసే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో పనుల పురోగతిలో వేగం పెంచాలి : ఎంఈవో రాము

నవతెలంగాణ-నెల్లికుదురు

పాఠశాలలు పున:ప్రారంభమయ్యే లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిలో వేగం పెంచాలని మండల విద్యాశాఖ అధికారి రాము డీఈఈ ఆర్ అండ్ బీరాజేంద్రా అన్నారు. మండలంలోని పడమటి గడ్డ తండా, కుంటతండా, దూపతండా, కొత్తూరు తండా, ఎర్రబెల్లి గూడెం, కాచికల్లు, రేగడితండా, వరంబండ తండా, రామన్నగూడెం గ్రామాల్లోని పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం తదితర పనులు ఎంత మేరకు పూర్తయ్యాయో తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 31 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యేలోపు అన్ని పాఠశాలల్లో పనులు 100శాతం పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఈ రాజు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కాపురి సుధాకర్, సిఆర్పి బి.కవిత పాల్గొన్నారు.

సబ్సిడీపై జిలుగు, జనుము విత్తనాల పంపిణీ

- మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సబ్సిడీపై రైతులకు జీలుగు, జనుము విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విత్తన పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందాలంటే మొదట రైతులు పచ్చి రొట్ట విత్తనాలను వాడాలని అన్నారు. భూసార పరిరక్షణ కోసం పచ్చి రొట్ట పైరు సాగు చేసి భూమిలో కలియ దున్నినట్లయితే భూసారం పెరుగుతుంది. తద్వారా అధిక దిగుబడి పొంది రైతు ఆర్థికంగా లాభం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిలుగు ఒక బస్తా 30 కేజీలు సబ్సిడీపై 1116 రూపాయలు, జనుములు ఒక బస్తా 40 కేజీలు సబ్సిడీపై 1448 రూపాయలను చెల్లించి తీసుకోవాలని అన్నారు. వీటిని పొందాలంటే రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ తీసుకొని కేంద్రాల్లోకి వెళ్ళితే మీకు దొరుకుతాయని అన్నారు. పంటలపై చీడపురుగులు విషయంలో ఏ సమస్య వచ్చినా సంబంధిత వ్యవసాయ అధికారిని లేదా ఏఈఓ సంప్రదించి సలహాలు తీసుకోవాలని అన్నారు. రైతులు ఏ రకమైన విత్తనాలనుకున్న రసీదు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు నిర్వాహకులు పాల్గొన్నారు.



పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ

• 'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ-చిన్నగూడూరు

గత నెల 28న 'నవతెలంగాణ'లో ప్రచురితమైన అందుబాటులో ఉండని పశు వైద్యాధికారిణి అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శనివారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య శాఖ అధికారి సుధాకర్ విచారణ చేసి, సంబంధిత పశు వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి విధులకు ఆలస్యంగా వచ్చినట్లు సమాచారం ఉంటే శాఖా పరమైన చర్యలు తీసుకోనున్నట్లు సుధాకర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పనులను త్వరగా పూర్తి చేయాలి

• ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఏఈ అరుణ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రతీ పాఠశాలకు నిధులు మంజూరు చేసిందని ఆ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఏఈ అరుణ్ అన్నారు. శనివారం మండలంలోని ఫతేపురం, మాటేడు, దుబ్బతండా, పోలేపల్లి తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం మరమ్మతుల పనులకు గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పచెప్పిందని కమిటీలు త్వరగా పనులు పూర్తిచేసి జూన్ 15 వరకు పనులు పూర్తి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కెనాల్ కాల్వదారి ఆక్రమించిన పీఎస్ఆర్ స్కూల్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

డీబీఎం-59 కెనాల్ కాల్వ దారిని పీఎస్ఆర్ స్కూల్ యజమాన్యం ఆక్రమించి అటువైపుగా ఎవరు వెళ్ళనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు తెలిపారు. కుడి వైపున భాషనబోయిన మల్లయ్య, చిన్న కొమురయ్య పెద్ద కొమురయ్య, వెంకన్న, శ్రీశైలం వీరి పొలాలు వైపు ఉన్న కాల్వ దారి నుండి రైతులను తమ పంట పొలాల దగ్గరికి వెళ్లకుండా కాల్వదారిని జేసీబీతో దారి పొడవుతా గుంతలు తీసి ఇబ్బందులు పెడుతున్నారని, ఈ దారి నాది అంటూ దీని నుండి ఎవరు నడవద్దని పీఎస్ఆర్ స్కూలు చైర్మన్ సోమేశ్వరరావు రైతులపై దాడులు చేసేందుకు కూడా సిద్ధమవుతున్నారు. గతంలో పలుమార్లు పీఎస్ఆర్ స్కూలు డిబిఎం 59 కెనాల్ కాల్వ ఆక్రమణకు గురైంది. అధికారులు పీఎస్ఆర్ స్కూలు చైర్మన్ పొనుగోటి సోమేశ్వరావును మందలించి రైతులను ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. అయినా రైతులను ఇబ్బంది పెడుతున్నాడని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



జర్నలిస్ట్ నవీన్ సేవలు ఎనలేనివి

• కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు శైల రావు

నవతెలంగాణ-పెద్దవంగర

పత్రికా రంగంలో తాళ్లపల్లి నవీన్ అందించిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు నెమరుగొమ్ముల శైల రావు అన్నారు. కొరిపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ నవీన్ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం బాధిత కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. నవీన్ అకాల మరణం బాధాకరం అన్నారు. జర్నలిస్ట్‌గా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉట్ల వీరా రెడ్డి, చట్ల యాకన్న తదితరులు ఉన్నారు.



పంబారట్టు స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ పెద్ద చెరువులో మిల్లర్ల సహకారంతో నిర్మిస్తున్న పంబారట్టు స్టేజి నిర్మాణానికి అయ్యప్ప భక్తులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఓలం చంద్రుడు, పోలేపల్లి యాకోబు రెడ్డి, బోగోజు నాగేశ్వర చారి, ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి, గురుస్వాములు గాంతి వెంకట్ రెడ్డి, తారాల సంపత్, కొత్తపెల్లి శేఖర్, రావుల శ్రీనాథ్ రెడ్డి, పోలేపల్లి తిరుపతిరెడ్డి, కీర్తి సుధాకర్, యనమాల ప్రభాకర్, హరినాయక్, తోట రమేష్, సంకపల్లి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

నవతెలంగాణ-పెద్దవంగర

సమాజంలోని మూఢవిశ్వాసాలను ఖండిస్తూ, అజ్ఞాన అంధకారంలో మగ్గిపోతున్న మానవాళికి జ్ఞానోదయాన్ని కలిగించిన క్రాంతిదర్శి వీరబ్రహ్మేంద్ర స్వామి అని మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బోగోజు సురేష్ బాబు, బోగోజు రత్నవిలాచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరించి, మాట్లాడారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తన తత్వాలతో సమాజంలో చైతన్యాన్ని తీసుకు వచ్చారని, ఆయన ఒక గొప్ప కాలజ్ఞాని అని కొనియాడారు. ప్రతి యూనివర్సిటీలో వారి జీవితంపై పరిశోధనలు చేసేందుకు ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర చారి, సోమయ్య రాంప్రసాద్, సతీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా జనత గ్యారేజ్

నవతెలంగాణ-మరిపెడ

ప్రార్థించే చేతుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అంటూ మానవత్వాన్ని చాటుకున్న జనతా గ్యారేజ్ టీం సభ్యులు మృతుని కుటుంబానికి అండగా నిలిచారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెన్నె సోమయ్య కుటుంబానికి జనతా గ్యారేజ్ అండగా నిలిచింది. మేమున్నామంటూ గ్యారేజీ సభ్యులు ఆర్థిక తోడ్పాటుకు ముందుకు వచ్చారు. మృతుని కుమారుడు వెన్నె నాగరాజుకి 50 కేజీల బియ్యం రూ.5000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనతా గ్యారేజ్ సభ్యులు గంటల మహిపాల్ రెడ్డి, వేర్మరెడ్డి అశోక్ రెడ్డి, గంధసిరి వేణు, ఉప్పల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

• తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత



నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ సరిత అన్నారు.శనివారం మండలంలోని వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్, ఎస్సై మహేష్‌తో కలిసి వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించడం ద్వారా చట్టాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. లేబర్ కార్డు, వినియోగదారుల పరిరక్షణ చట్టం, సమాచార హక్కు చట్టాల యొక్క ఆవశ్యకతను వివరించారు. వేసవి కాలంలో ఎక్కువగా భూ తగాదాలు ఏర్పడతాయని, వాటిని సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం, బాల్య వివాహాలు చేయడం నేరం అన్నారు. పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. సమాజంలో యువత ముఖ్యంగా గంజాయికి బానిసలు అవుతున్నారని చెప్పారు. మైనర్‌కు వాహనాలు ఇవ్వరాదని, ప్రమాదాలు సంభవిస్తే తల్లిదండ్రులను జైలుకు పంపిస్తామన్నారు. సత్వర న్యాయం కోసం ప్రతి రెండు నెలలకొకసారి నిర్వహించే జాతీయ లోక్ అథాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 3 లక్షల లోపు ఆదాయం కలిగిన వారు అర్జీ పెట్టుకుంటే ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని చెప్పారు. కాగా పెద్దవంగరలో నిర్వహించిన న్యాయ సదస్సులో మండలంలోని ఎరువుల దుకాణందారులు ఎక్కువ ధరలకు ఎరువులు, యూరియా అమ్ముతున్నారని, ఎరువుల విక్రయాలకు సంబంధించిన రశీదులు ఇవ్వడం లేదని, వారి షాపుల్లో ఎరువులు కొనుగోలు చేస్తేనే యూరియా అమ్ముతున్నారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన జడ్జి మండల వ్యవసాయ అధికారితో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎక్కువ ధరలకు ఎరువులు అమ్మే దుకాణందారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణ, మానిటరీ కమిటీ సభ్యులు వెంకన్న, కార్యదర్శులు వెంకన్న, మురళి, నాయకులు నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, ముత్తినేని శ్రీనివాస్, తంగెళ్ళపల్లి మల్లికార్జున చారి, బోనగిరి లింగమూర్తి, రాందయాకర్ రెడ్డి, మల్లేష్, రమేష్, అనిల్, యాకన్న, బిక్షపతి, సోమయ్య, కారోబార్ కుమారస్వామి, ప్రమోద్, పోలీసులు రాజారాం, సుధాకర్, సంతోష్, సురేష్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అదనపు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

• సీపీఎం అధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన, వినతి



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో ప్రజలు, విద్యార్థులు, రైతులకు ఆధార్ కార్డు సేవలకై ఇబ్బందులు తలెత్తకుండా మండల కేంద్రంలో మరికొన్ని ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అదనపు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం అధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వికాస్ బ్యాంక్‌లో ఉన్న ఆధార్ సెంటర్ నిరంతరం నడవకపోవడం, మరో సెంటర్ గత రెండు నెలల క్రితం నుండి నిలుపుదల చేయడంతో ఆధార్ సెంటర్‌లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మరికొన్ని రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కానున్నాయని విద్యార్థుల చదువులకు, రైతుల రుణాలమాఫీ, నూతన రుణాలు, మహిళలకు గ్యాస్ సబ్సిడీ తదితర అవసరాలకు ఆధార్‌కార్డు అత్యవసరం అవుతుందని అన్నారు. ప్రస్తుతం రెండు సెంటర్‌లు నడవక పోవడంతో మానుకోట, ఖమ్మం, డోర్నకల్, బయ్యారం తదితర ప్రాంతాలకు వ్యయా ప్రయాసలతో కూడిన ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ సెంటర్ రెగ్యులర్‌గా నడవకపోవడం, అదనపు సెంటర్‌లు లేకపోవడం వలన వృద్ధులు, వికలాంగులు,చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మండల కేంద్రంలో అదనపు ఆధార్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న ఆధార్ సెంటర్‌లు నిరంతరం నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారు రవీందర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య హరి నాయక్, మండల నాయకులు వివి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, బి.లోకేశ్వరావు, జె.సత్యం, కె.రామకృష్ణ, జి.వీరభద్రం, ఎస్.నాగరాజు, టి.నాగేశ్వరరావు, వీ.వీరభద్రం, వీరన్న, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అవినీతిని అరికట్టాలి

• ఈజీఎస్ కార్యాలయం ముందు నిరసన

నవతెలంగాణ-మరిపెడ

మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పనులలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయం ముందు మండలంలోని లూనావత్ తండకు చెందిన గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లూనావత్ తండకు చెందిన ఉపాధి కూలీలు లూనావత్ లక్ష్మణ్, బి.చందూలాల్, ఎల్.లక్పతి, బి.సైదులు, బీరెడ్డి, ఎల్.వెంకన్న, బిక్షం, ఎల్.బద్రు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో స్థానిక మేటు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో పని చెయ్యని వారికి మాస్టర్‌లో హాజరు వేస్తూ వచ్చిన వారికి అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబంలో పదిమంది ఉంటే అందులో ఒక్కరు వచ్చిన మిగతా వారికి హాజరు వేసుకుంటున్నారని, కొంతమంది విద్యార్థులు డిసెంబర్ జనవరి నెలలో వారు హైదరాబాదులోని కాలేజీలలో ఉండగా వారి పేరున డబ్బులు ఎలా పడుతున్నాయని వారు ప్రశ్నించారు. అంతేగాక పెళ్లి చేసుకొని పోయినవారికి ఇక్కడ మాస్టర్ నుండి తొలగించవలసి ఉండగా, వారుపని చేయక పోయినా వారి ఎకౌంట్లో వేల రూపాయలు ఎలా జమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి లక్ష్యంతో ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని కొంత మంది స్వార్థపరులతో పథకానికి చెడ్డపేరు వస్తుందని దీంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

ఇంత జరుగుతున్న మండల స్థాయి అధికారులు జాతీయ గ్రామీణ ఉపాధి పనులపై పర్యవేక్షణ లేదని దీంతో మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కుమ్మక్కై అవకతవకలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి లూనావత్ తండాలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎంపీడీవో జి.రేవతికి అందజేశారు.



ఉపాధి పనుల్లో జాడలేని సౌకర్యాలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో కనీస సౌకర్యాల జాడలేదని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమీనాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదరికాన్ని నిర్మూలించేందుకు, వలసల నివారణకై 2005 నాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి వంద రోజుల పని కల్పించ బడుతుందన్నారు.దీంతోపాటు ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మౌళిక సౌకర్యాలు కల్పించాలి. అధికారులు సౌకర్యాలు కల్పించకుండా ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు. ఉపాధి కూలీలు పని చేసి నెలలు గడిచిన సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేసిన పనికి బిల్లు చెల్లించుటలో జాప్యం చేయడం ఎందుకని అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు రూ.600 కూలీ చెల్లించాలని, ప్రభుత్వమే పనిముట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

సంబంధిత ఉపాధి హామీ అధికారులు తక్షణమే స్పందించి పని ప్రదేశంలో ఉపాధి హామీ చట్టప్రకారం కనీస సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి, రంజిత్, వెంకటయ్య, సత్యం అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ప్రతీ ఒక్కరు అండగా ఉండాలి

• కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంతోష్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పేదలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కాంగ్రెస్ తొర్రూరు మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ కోరారు. శనివారం మండలంలోని హరిపిరాల గ్రామ శివారులో ఉన్న కాశిగూడెంకు చెందిన షేక్ ఖాసిం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు,50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మృతుడు ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల సరైన వైద్యం అందకపోవడంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెవిటి సధాకర్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు తోట అశోక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్దల పరుశురాం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సారయ్య కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో మొగలగాని సారయ్య కుటుంబాన్ని శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోత్ రాము నాయక్, ప్రవీణ్, మండలాధ్యక్షులు ముసలయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య రవి నాయక్, గ్రామాధ్యక్షుడు వల్లాల వెంకన్న, దెవేశ్వరరావు, కొండయ్య, మేకల కృష్ణమూర్తి, పిచ్చయ్య, చంద్రావు, వీరన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిరుద్యోగ యువతీ యువకులు కంప్యూటర్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శనివారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజునగర్ ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలన్నారు. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి మాట్లాడారు. నెల రోజులపాటు శిక్షణ ఉంటుందని కోర్సు పూర్తి చేసిన తర్వాత సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

23న కళ్యాణం, 27న నాగవెల్లి

నవతెలంగాణ-మంగపేట

మల్లూరు హేమాచల క్షేత్రంపై నేటి నుండి ఈ నెల 28 వరకు పది రోజుల పాటు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయని ఆలయ ఇన్చార్జి ఈఓ మహేష్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 23న వైశాఖ శుద్ధ ఏకాదశి అభిజిత్ లగ్నంలో స్వామి వారికి, అమ్మవారికి భద్రాచలం పూజారులు అమరవాది మురళి కృష్ణమాచార్యులు అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపిస్తారు. 27న నాగవెల్లి కార్యక్రమం నిర్వహిస్తారు. చివరిగా 28న రంగులు చల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైనా చతీస్‌గడ్, మహారాష్ట్రల నుంచి యాత్రికులు అధిక సంఖ్యలో జాతరకు తరలివస్తుండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్ల, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సదుపాయాలని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇన్చార్జి ఈఓ మహేష్ తెలిపారు.



రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం మండలం అంకుషాపూర్ రైసుమిల్‌పై చర్యలు తీసుకోవాలని శనివారం డీఎం ముందు దామరకుంట గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అన్నపూర్ణ మాక్స్ సెంటర్ నిర్వాకులు,రైస్ మిల్లు యాజమాన్యం కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛందంగా ఒక 40బస్తాకు ఒక కేజీ ధాన్యం ఇచ్చిన ప్రతి లారీకి నాలుగు క్వింటాల ధాన్యం కట్ చేస్తున్నారని డీఎం రాఘవేంద్రకు రైతులు తమ ఆవేదన తెలిపారు. మెట్రాలజీ డిపార్ట్మెంట్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. ఏఎంసీ కాంటాలు నాణ్యమైనవి కాకపోవడంతో ప్రతి లారీ తూకంలో వ్యత్యాసం వస్తుందని, సెంటర్ నిర్వాహకులు రైతుల ముందు, డీఎం ముందు తెలిపారు. ఈ విషయం తెలపడంతో రైతులు మిల్లు యాజమాన్యం, అన్నపూర్ణ మ్యాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పది లారీల ధాన్యం తూకంలో వ్యత్యాసం సంబంధించిన పత్రాలు డిఎంకు రైతులు చూపించారు. నష్టపోయిన రైతులకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని డిఎం రాఘవేంద్ర రైతులకు భరోసా కల్పించారు.

ఆఫ్‌లైన గ్రాండ్ టెస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి శైలజ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్టుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి శైలజ తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... గ్రూప్-1(ప్రిలిమ్స్), సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్)- 2024 పరీక్షకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు బి.సి. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్టును నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రూప్-1 (ప్రిలిమ్స్) గ్రాండ్ టెస్టును హనుమకొండలోని బిసి స్టడీ సర్కిల్ లో ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29, 31 జూన్ 1, 3 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్)-2024 ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్టును ఈ నెల 23, 26, 28, 30, జూన్ 10, 12 తేదీలలో హైదరాబాద్ లోని సైదాబాద్ స్టడీ సర్కిల్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్టుకు జిల్లాకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు https:// studycircle. cgg.gov.in సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు 040-27077929, 24071178 నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని ఆమె సూచించారు.



రైతులు అధైర్య పడొద్దు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లోని వరిధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని తాడిచెర్ల పీఏసీఎస్ ప్యాక్స్ బందం భరోసా కల్పించింది. శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్‌రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తోందని, రైతులు ఆందోళన చెందకుండా ధాన్యాన్ని అరబెట్టాలని సూచించారు. రైతులు పండించిన చివరిగింజ వరకు కొనుగోలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సొసైటీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్,రాగం ఐలయ్య, మధు పాల్గొన్నారు.




గణపురం : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించాలని, కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరిపంట, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నీట మునిగి రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

మహాదేవపూర్ :ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాదేవపూర్, బెగుళూరు, సూరారం, ఏలికేశ్వరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరపతి సంఘం చైర్మెన్ సల్లా తిరుపతయ్య పరిశీలించారు. అనంతరం హమాలీలకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట సంఘం ముఖ్యకార్యనిర్వహనాధికారి రాజబాబు, స్థానిక ధాన్యం కొనుగోలు నిర్వాహకులు రైతులు ఉన్నారు.

వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధ్వర్యంలో గారేపల్లి టీచర్స్ కాలనీలో వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభించారు. ఖో-ఖో శిక్షకులు కురుసం అశోక్ కుమార్ నిర్వహణలో వేసవి క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో పాల్గొంటున్న పిల్లలకు శని వారంకీ.శే. వావిల్ల సురేందర్ (టీచర్) స్మారకార్థం వారి కుమారుడు వావిల్ల సాగర్ క్రీడాకారులందరికీ సమరూప క్రీడా దుస్తులు బహుకరణ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు సందీప్, శ్రీనివాస్, భాస్కర్, ఉపాధ్యాయులు అనిల్, సాంబశివుడు, నాగరాజు, మోహన్ సీనియర్ ఖో ఖో క్రీడాకారులు మంతెన శ్రీనివాస్, సజన్ పాల్గొన్నారు.



నిరుద్యోగులను నిండాముంచిన కేసీఆర్

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను నిండా ముంచింది కేసీఆర్ ప్రభుత్వమేనని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో కెసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, పదేళ్లలో రూ.6లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థికస్థితిని గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కషి చేస్తోందన్నారు. అధికారంలోకి రాలేదనే ఒత్తిడిలో కేసీఆర్, కేటీఆర్‌లు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. తాను నిరుద్యోగుల పక్షాన పోరాడినందుకు జైలుకు పంపారని, కానీ కవిత లిక్కర్‌స్కామ్‌లో జైలుకు వెళ్లి తెలంగాణ ఆడబిడ్డలకు తలవంపులు తెచ్చిందన్నారు. 2021లో పట్టభద్రులు నమ్మకంతో పల్లాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తే నట్టేట ముంచిపోయినందునే ఈ ఎమ్మెల్సీ ఉపఎన్నిక వచ్చిందని గుర్తు చేశారు. తిరిగి ఏ ముఖం పెట్టుకొని బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడుగుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదలకు కషి చేస్తానని, 2లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసేలా చూస్తానని అన్నారు. సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ అమలుకు కషి చేస్తామన్నారు. 317 జీవో ద్వారా ఉద్యోగులకు ఇబ్బందులు కలిగాయని వాటిని సరిచేస్తామన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఉద్యోగులకు బీఆర్ఎస్ పాలనలో జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి 1వ తేదీనే జీతాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కేటీఆర్ మాయమాటలు చెప్పి అబద్ధపు ప్రచారం చేసి ఓడించాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని మల్లన్న కోరారు.

అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల తరుపున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ అని వారిని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూపాలపల్లి నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ప్రతీ ఒక్కరూ కష్టపడాలని సూచించారు.భూపాలపల్లి నియోజకవర్గంలో 16,368 ఓట్లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలు సైనికుల వలె పని చేసి శాసనమండలికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి కోఆర్డినేటర్ మార్క్ విజయ్,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ సంపత్ రావు, అప్పం కిషన్,పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పల రాజేందర్, కౌన్సిలర్లు శ్రీనివాస్ ముంజల రవీందర్, సజ్జనపు స్వామి, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలి

జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ

నవతెలంగాణ-భూపాలపల్లి



పీఎస్‌యూ, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టీఎస్ బదులుగా టీజీగా మార్చాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్‌కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్‌యులు, ఏజెన్సీల పేర్ల ముందు టీఎస్‌కు బదులు టీజీగా మార్చాలని ఆదేశించారు. ఉదాహరణకు టీఎస్ఎన్పిడిసిఎల్ పేరును ఇక నుంచి టీజీ ఎన్పీడీసీఎల్‌గాను, టీఎస్ఆర్టీసీ పేరును టీజీ ఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టీజీతో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆయన సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్‌ప్లాట్‌ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆయన పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని ఆయన సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, ఆ నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు ఆయన అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ఉప్పొంగిన మోరంచ వాగు





మహదేవపూర్ : మహాదేవపూర్, పలిమల మండలాల్లో రెండు రోజుల కురుస్తున్న అకాల వర్షాలకు, గాలీవాన బీభత్సానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు చేతికి వచ్చిన వరి పంట నేల మట్టం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఉమ్మడి మండలంలోని కాళేశ్వరం, అన్నారం, పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, నాగపల్లి, మెట్‌పల్లి, మహాదేవపూర్, ఎడపల్లి, బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి, ఎలికేశ్వరం, బెగులూరు, సూరారం, రాపల్లికోట, అంబటిపల్లి, పెద్దంపేట, పంకెన, ముకునూరు, పలిమల, సర్వాయిపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయిందవి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నీట మునిగిన పంట పొలాలు -నిలిచిపోయిన రాకపోకలు

నవతెలంగాణ-గణపురం

గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కొండాపురం వెల్తుర్లపల్లి మధ్యలో ఉన్న మోరంచ వాగు ఉప్పొంగింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. మొరంచవాగు పక్కన ఉన్న పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. వరి పంట పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారు. మోరంచవాగు ఉప్పొంగడంతో 10గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి.



అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పర్యవేక్షణ

త్వరగా పనులు పూర్తి చేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ

ములుగు : జిల్లాలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ పరిశీలించారు. శనివారం ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లను పరిశీలించి, పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. అలాగే వాష్ ఏరియా బేసిన్‌లలో ట్యాప్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్తు, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీసి, తగిన సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీని పరిశీలించి గడులోపు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఏ బాలస్వామి, వాజేడు, తాడ్వాయి, వెంకటాపురం ఏపీఎంలు పాల్గొన్నారు.



ఆశాలకు పారితోషికం చెల్లించాలి

ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) వినతి

నవతెలంగాణ-ములుగు

ఎన్నికల విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు పారితోషికం చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి రాజ్‌కుమార్‌కు, డీఎంహెచ్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశావర్కర్లకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూనేషన్ డబ్బులు అధికారులు చెల్లించలేదని,గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆశాలు అందరు పోలింగ్ బూత్‌ల్లో విధులు నిర్వహించారు. కానీ నెలలు గడుస్తున్న ఇప్పటికీ సంబంధించిన అధికారులు మాత్రం డబ్బులు చెల్లించలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, శిరీష, కేతా, రజిత తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పస్రాలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం గ్యానం వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బండారు రవికుమార్ హాజరై మాట్లాడారు. ములుగు జిల్లాలో అకాల వర్షాలతో రైతాంగం తీవ్రంగా దెబ్బతిన్నారని, ధాన్యం ఆరబెట్టే అవకాశం లేక ధాన్యం కాపాడుకునేందుకు నానా పాట్లు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలో సాగు చేస్తున్న మిర్చి రైతులకు గిడ్డంగులు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐటిడిఏ, ప్రభుత్వం ఏటూరు నాగారం మండల కేంద్రంలో మిర్చి ఏసి గోదాములు నిర్మించాలని డిమాండ్ చేశారు. వాజేడులో మోడికుంట, గుండ్ల వాగు ప్రాజెక్టును వెంటనే నిర్మించాలని, తునికాకు కూలీలకు బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, పొదిలి చిట్టిబాబు, రత్నం రాజేందర్, రఘు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు : సీతక్క

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని

కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశం

నవతెలంగాణ-ములుగు



రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు పూర్తిగా దెబ్బతినడం జరిగిందనీ, ములుగు జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందన్నారు. తమది రైతు ప్రభుత్వమని, రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్, అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

జూన్ 8న జాతీయ లోక్ అదాలత్

బార్ అసోసియేషన్ న్యాయవాదులు సహకరించాలి

సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్య లాల్

నవతెలంగాణ- ములుగు




జూన్ 8 నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌కు బార్ అసోసియేషన్ న్యాయవాదులు సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్యలాల్ కోరారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 8న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు బార్ అసోసియేషన్ మెంబర్స్‌తో శనివారం జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్యలాల్ హాజరై మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచనల మేరకు జూన్ 8న ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు బార్ అసోసియేషన్ మెంబర్స్ సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్క రించుకునేలా అందరూ సహాయపడాలని తెలిపారు. కార్యక్రమంలో ములుగు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే సునీల్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

విత్తన ఉత్పత్తి చేసే రైతులు

ప్రైవేట్ కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర

నవతెలంగాణ- ములుగు



జిల్లాలోని రైతులు వానాకాలం 2024లో బాండ్ కల్టివేషన్ ద్వారా విత్తన ఉత్పత్తి చేసే రైతులు సంబంధిత ప్రైవేట్ కంపెనీలతో తప్పనిసరిగా అగ్రిమెంట్ చేసుకోగలరనీ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్ర తెలిపారు. శనివారం జిల్లా వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ అధికారులతో కలిసి వరి ధాన్యం కల్లాలను సందర్శించి రైతులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అగ్రిమెంట్‌ను పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, రైతులు విత్తనాలు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేసి రసీదు తీసుకోవాలని సూచించారు. రసీదును పంట కాలం ముగిసే వరకు భద్రపరుచు కోగలరన్నారు. కంపెనీ లేబుల్ లేకుండా విడి విత్తనాలు కొనకూడదని, విడి లేబుల్ లేని విత్తనాలు కొని మోసపోవద్దన్నారు. పత్తి విత్తనాలు తొందరపడి విత్తుకోవద్దని సరైన వర్షాకాలం నమోదయి భూమిలో ఉష్ణోగ్రత తగ్గిన తర్వాత విత్తుకుంటే మొలకలు, మొక్క ఆరోగ్యంగా ఉంటుందని సూచించారు. ములుగు, వెంకటాపూర్ మండలాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏం సంతోష్, విస్తరణ అధికారులు ఎస్ జ్యోతి, కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం మే 19, 2024 www.navatelangana.com

తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తడిసన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని జై మహాభారత్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఎస్ పీ కే సాగర్ అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని పంబాపూర్ ఆజంనగర్ గొల్లబుద్ధారం దీక్షకుంట గ్రామాలలో వర్షాల కారణంగా తడిసిన వరిధాన్యాన్ని సాగర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వరి ధాన్యం తడిసి రైతులు అన్నమో రామచంద్రా అని ఏడుస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చిమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ గా చెప్పినటువంటి బోనస్ 500 రూపాయలు ప్రతి బస్తాకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల పక్షాన కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడుతామని హెచ్చరించారు.

ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ట్రాఫిక్ నియమ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పస్రా ఎస్సై కమలాకర్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. జాతీయ రహదారికి ఇరువైపులా అనుమతి లేకుండా ఇసుక లారీలు నిలిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అధిక లోడ్‌తో వెళ్లిన, రోడ్డు నియమాలు పాటించకుండా అతివేగంతో వాహనాలు నడిపినా ఉపేక్షించబోమన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగు ఖరారు

24వేల ఎకరాల్లో పంటలకు అంచనా...

పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్న వ్యవసాయ శాఖ

విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసేలా కసరత్తు

జూన్ మొదటి వారంలో ప్రారంభం కానున్న సాగు పనులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలం సాగుకు మండల వ్యవసాయ శాఖ సన్నద్ధమవుతోంది. సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందస్తుగా సిద్ధం చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. గతంలో మండలంలో కొన్ని గ్రామాల్లో ఎరువుల కొరత ఏర్పడిన నేపథ్యంలో ఈసారి అలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ముందస్తుగానే పక్క ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇప్పటి వరకు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి విత్తనాల, ఎరువుల డీలర్ల వద్దకు వెళ్లి తనిఖీలు చేస్తున్నారు. సొసైటీల డీలర్ల వద్ద ఉన్న డీఏపీ, యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల లభ్యతపై లెక్కలు వేశారు. సీజన్ ఆరంభానికి ముందుగానే విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు దుక్కులు దున్నుకోని సిద్ధం చేసుకున్నారు. సీజన్ ఆరంభంలో సరైన వర్షాలు కురిస్తే వెంటనే పత్తి విత్తనాలు పెట్టుకోవడంతో పాటు వరినార్లు పోసుకునేందుకు సిద్ధవుతున్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక రూపొందించుకున్నారు.



పంటల సాగు అంచనా ఇలా...

మండలంలో మొత్తం 15గ్రామపంచాయతీల పరిధిలో 22రెవెన్యూ గ్రామాల్లో 24వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయునట్లుగా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.వరి 160,00, పత్తి 3,500, మిర్చి 2,500, ఇతర పంటలు 15,00ఎకరాల్లో సాగు చేయునట్లుగా అంచనా వేసినట్లుగా మండల వ్యవసాయ అధికారి ఏ.సుధాకర్ తెలిపారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, ఎంవోపీ తదితర 6,890 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉంటాయని అంచనా వేశారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

ఎకరాకు రూ.లక్ష ఆదాయం పొందే అవకాశం

ఫ్యాక్టరీ నిర్మాణానికి వేగంగా చర్యలు

ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి

ఎన్నికల కోడ్ వల్లే అంతర్ పంట ప్రోత్సాహంలో ఆలస్యం

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి అనసూయ

నవతెలంగాణ-ములుగు



ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారిని గుండె అనసూయ అన్నారు. శనివారం కెన్ కంపెనీ నర్సరీ, ఫ్యాక్టరీ నిర్మించే స్థలాలను ఉద్యాన శాఖ అధికారి కళ్యాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఇక్కడి సహజ నేలలు, నీటి వనరులు ఆయిల్ ఫామ్ ఎక్కువ దిగుబడికి సహకరిస్తాయని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 1775 ఎకరాల్లో రైతులు పంట సాగు చేస్తున్నారని, కానీ తమ లక్ష్యం మాత్రం జిల్లాలో 5వేల ఎకరాల్లో సాగుకు చేసేందుకు ప్రోత్సహించేందుకు కషి చేస్తున్నామని తెలిపారు. హార్టికల్చర్‌తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, రైతుల సహకారంతోనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని వివరించారు. మూడు నుండి ఐదువేల ఎకరాలు సాగు చేస్తేనే ఫ్యాక్టరీ నిర్మాణం సాధ్యమవుతుందని, ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే ములుగు జిల్లావ్యాప్తంగా ఎన్నో వేల మంది స్థానికులకు ఉపాధి దొరుకుతుందని రైతులకు కూడా మేలు జరుగుతుందన్నారు. ములుగు జిల్లాలో కేన్ కంపెనీ యాజమాన్యం ఫ్యాక్టరీ నిర్మాణం చేసేందుకు వేగంగా చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు ఎలాంటి భయాందోళన చెందవద్దని, పంట దిగుబడి పూర్తిగా కెన్ కంపెనీ వారి కొనుగోలు చేస్తారని, ఇందులో ఎలాంటి సందేహాలు ఉండవద్దని ఆమె రైతులకు భరోసా ఇచ్చారు. ఇప్పటికే నర్సరీలో రెండు లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని, అధికారుల నిరంతర పర్యవేక్షణ, కంపెనీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రతి మంగళ, శుక్రవారం రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కోతుల బెడద లేకుండా తక్కువ పెట్టుబడితో ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల ఆదాయం ఆయిల్ ఫామ్ పంట సాగుతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఆయిల్ ఫామ్ సాగు కోసం ప్రత్యేకంగా సైంటిస్టును నియమించుకొని ఆయన సూచనలు మేరకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామని మంచి విత్తనాలతో రైతులకు మొక్కలు అందజేస్తున్నారని, రైతులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతుల గురించి ఉద్యానవన శాఖ అధికారి దష్టికి తీసుకొని వెళ్లగా పట్టాదారు పాస్‌పుస్తకాలు లేని రైతులు నేరుగా తమను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామని, వారి ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రత్యేక కార్యచరణ చేపడతామని స్పష్టం చేశారు. ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే రైతులు మరింత సమాచారం కోసం ఉద్యానవన శాఖ అధికారులను, కేన్ కంపెనీ మార్కెటింగ్ సిబ్బందిని సంప్రదించి ఆయిల్ ఫామ్ సాగుపై వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధం కావాలి

టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జూన్ 09న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రీజనల్ కో ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఐడిఓసి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీపిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 9న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు గ్రూప్ -01 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జూన్ 09న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా పోలీసు



శాఖ నుంచి ఎస్‌హెచ్ ఓ స్థాయి అధికారి పరీక్ష పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షించాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేసి క్లోజ్డ్ వాహనంలో పోలీస్ ఎస్కార్ట్ ద్వారా ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ ఎస్కార్ట్ ద్వారా తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు ప్రశ్నపత్రాలను తరలించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసే గ్రూప్ 01 ప్రిలిమినరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రీజనల్ కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రైతులు జాగ్రత్తలు పాటించాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయాధికారుల సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

అకాల వర్షాలు కురుస్తున్నందున, రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో స్వాతి అన్నారు. శనివారం మండలంలోని గంగారం, కాటాపూర్ గ్రామాల్లో గల ఎంఏసీఎస్, పీఏసీ, పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్ షీట్ లు కప్పి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని సక్రమంగా తాలు లేకుండా తూర్పార పట్టి, ధాన్యాన్ని ఆర బెట్టాలన్నారు. తేమ 13శాతం నుండి 17వరకు ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈవోలు జిజే రవికుమార్, భవాని, రైతులు పులి నరసయ్య గౌడ్, రంగు సదయ్య, కొంకతి సమ్మయ్య, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.



బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో శనివారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవ వేడుకలను ఆలయ కమిటీ విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయం వద్ద వేద పండితుల నడుమ వేద పద్యాలతో ఆరాధన మహోత్సవం యజ్ఞ పూజలు, హోమాలు నిర్వహించి, అన్నదానం చేశారు. సంఘ సభ్యులు, విశ్వబ్రాహ్మణ కులస్తులు, గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ ఆలయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ఆలయ అభివద్ధికి తోడ్పడాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శంగారం వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, మండల అధ్యక్షులు లక్ష్మణమూర్తి, బిక్షపతి, విష్ణుమూర్తి, గురుమూర్తి, దేవేందర్, వేణు, సమ్మయ్య, సంతోష్, రాజు, అంజి, సూర్యం, రవి, రాజయ్య, మల్లయ్య, లింగమూర్తి, చంద్రమౌళిపాల్గొన్నారు.



వర్మీ కంపోస్టు తయారు చేయాలి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో వర్మి కంపోస్ట్ తయారు చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం మద్దులపల్లి గ్రామపంచాయతీలో తయారు చేసిన వెర్మికంపోస్ట్‌ను ఆయన పరిశీలించారు. ఇప్పటికే మండలంలోని 9గ్రామపంచాయతీల్లో కంపోస్టు తయారీ జరుగుతున్నట్లు తెలిపారు. మద్దులపల్లిలో తయారైన వెర్మీకంపోస్ట్‌ను 20కిలోలకు రూ.200 చొప్పున అమ్మినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి స్వాతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రానికి చెందిన పర్సవేన మహేష్‌కు చెందిన ఎద్దు శనివారం ఉదయం మేత కోసం వెళ్లగా ఊరు చివర్లో ఉన్న ట్రాన్స్ఫర్ కు తగిలి అక్కడికక్కడే మృత్యువాతపడినట్టు బాధితుడు తెలిపారు. ఎద్దు విలువ సుమారు లక్ష రూపాయల పూనే ఉంటుందని పేర్కొన్నారు సంఘటన స్థలానికి కరెంటు లైన్‌మెన్ వచ్చి పరిశీలించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు మహేష్ కోరారు.



బాధిత కుటుంబానికి సత్తెన్న పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్ భార్య లీల దశదిన కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం హాజరయ్యారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

గ్రామాల వారీగా ఓట్ల సర్వే

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈ నెల 13 జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయో తెలుసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు సర్వేలు చేస్తూ లెక్కలు వేసుకుంటున్నారు. గ్రామాల వారిగా బూత్‌ల వారిగా ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయనే విషయాన్ని బూత్ నాయకులను కార్యకర్తలు అడిగి తెలుసుకుంటున్నారు. మండలంలోని 34పోలింగ్ కేంద్రాల్లో 24936 ఓట్లు ఉండగా 1 వేల పైన ఓట్లు పోలైనట్టు రాజకీయ నాయకులు అంచనా వేశారు. అన్ని పార్టీల నాయకులకు తమ కార్యకర్తలు తమ అభ్యర్థులకు ఓట్లు వేయించారా లేదా అని ఆరా తీస్తున్నారు.



వనదేవతలను దర్శించుకున్న 'వంగపల్లి'

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను శనివారం సకుటుంబ సమేతంగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగలు దర్శించుకున్నారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారె సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ప్రసాదం అందించి సన్మానించారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ వనదేవతలను దర్శించుకోవడం ఎంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. ప్రభుత్వాలు వన దేవతల జాతరను ఇంకా అభివద్ధి చేయాలని అన్నారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నేడు ములుగు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎన్పీడీసీఎల్ ములుగు ఏఈ సాయి కష్ణ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రం ములుగు సబ్ స్టేషన్‌ల పరిధిలోని నేడు (ఆదివారం) రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ములుగు ఎన్పీడీసీఎల్ ఏఈ సాయికష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు సబ్‌స్టేషన్ పరిధిలోని ములుగు రెండవ ఫీడర్ లోని జీపి ఏరియా, రామాలయం టెంపుల్ ఏరియా, పత్తిపల్లి రోడ్డు, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏరియా లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరమతులు చేపడుతున్నందున విద్యుత్తు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.



మెడికల్ కాలేజీ నోటిఫికేషన్ రద్దు చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న మెడికల్ కాలేజీలో ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ ఏకపక్షంగా ఇష్టా రాజ్యంగా ప్యానల్ ఏర్పాటు చేయకుండా టెండర్లు పిలవకుండా ఒక్క ఏజెన్సీకి మాత్రమే అవకాశం కల్పిస్తూ ఉద్యోగాలు (32పోస్టులు) భర్తీకి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నోటిఫికేషన్ ఇవ్వడం సరైనది కాదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో ఉద్యోగుల భర్తీ ప్రక్రియ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. నాలుగేళ్లుగా ప్యానల్ ఏర్పాటు చేయకుండా కొత్త ఏజెన్సీలకు అవకాశం లేకుండా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నిర్లక్ష్యం చేస్తూ చోద్యం చేస్తున్నారని అన్నారు. నాన్ లోకల్ ఏజెన్సీలకు అక్రమంగా అవకాశాలు ఇస్తున్నారని, అంతేకాకుండా గతంలో కొన్ని ఉద్యోగాలకు అవకాశం ఇచ్చినప్పటికీ మళ్లీ అదే ఏజెన్సీలకు కొత్తగా భర్తీ చేయబోయే ఉద్యోగాల భర్తీ కాంట్రాక్ట్‌ను ఒప్పందం కుదుర్చుకోవడం ఏంటని ప్రశ్నించారు.వెంటనే మెడికల్ కాలేజ్ కి సంబంధించిన నోటిఫికేషన్ రద్దుచేసి టెండర్లు పిలిచి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్యానల్ ఏర్పాటు చేసి నూతన ఏజెన్సీలకు, అందులో ట్రైబల్ ఏజెన్సీలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.



మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య

నవతెలంగాణ-ములుగు

ఉమ్మడి వరంగల్, ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య లు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య లు హాజరై మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

మంగపేట : త్వరలో జరగబోయే పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ మండల శాక అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. మండలంలోని చెరుపల్లి గ్రామంలో కుర్సం రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమర్థవంతమైన నాయకత్వంలో ప్రజా సేవకోసం ముందుకు వచ్చిన తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కార్యకర్తలు కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల శాక ఉపాధ్యక్షుడు కుర్సం రమేష్, గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందం, బూర్గుల సతీష్, కస్ప ముకుందం, బిల్లాటి నరేష్, బేత వెంకటేష్, మల్యాల నరేష్, విశ్వనాదం, బేత శ్రీను, బత్తుల అరవింద్, రమేష్ పాల్గొన్నారు.



ఉచిత న్యాయ సలహాలను సద్వినియోగం చేసుకోవాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాకారం గ్రామ పంచాయతీ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఉచిత న్యాయం, కుటుంబ తాగదాలు, రైతుల సాగు చట్టాలు, పోక్సో చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలి

గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ నాయక్

ములుగు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నునావత్ మహేష్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేష్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు వినియోగించు కోవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా చాలామంది పట్టబద్రులు చదివి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు వారి సమస్యలను ఏ నాయకుడు తీర్చిన పాపాన పోలేదని, సరైన నాయకునికి ఓటును వేసి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.